# రేపే బాబ్లీ గేట్లు ఎత్తివేత

మహారాష్ట్ర వైపు మన రైతుల చూపు
నిరాశజనకంగా వర్షాలు ..
డెడ్ స్టోరేజ్ ముప్పులోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు
ఎస్సారెస్పీకి వచ్చిన వరద ఒక టీఎంసీ మాత్రమే



**నిజామాబాద్ :** ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వెలవెల బోతోంది. ఈ సీజన్‌లో జూన్ నెల ముగింపునకు చేరుకుంది. అయినప్పటికీ ఆశాజనకంగా వర్షాలు కురియలేదు. ఇప్పటి వరకు సంతృప్తికరంగా ఇన్‌ఫ్లో కూడా ఎస్సారెస్పీకి రాలేదు. కేవలం ఒక టీఎంసీ మాత్రమే వరద నీరు వచ్చింది. అయినప్పటికీ డెడ్ స్టోరేజీ ముప్పు నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బయట పడలేదు. వర్షాకాలంలో భారీ వర్షాలు కురవడం గగనమైన నేపథ్యంలో దిగువ ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈసారి వానలు తక్కువగా కురుస్తాయనే అంచనాల మేరకు రైతులంతా మొగులు వైపు చూస్తున్నారు. కారు మబ్బులు ఊరిస్తున్నప్పటికీ చినుకు రాల్చడం లేదు.
రైతులను సాంత్వన చేకూర్చేలా కొద్ది పాటి వర్షం కురుస్తున్నప్పటికీ ఊరటను ఇవ్వడం లేదు. ఈ పరిస్థితిలో జూలై 1(రేపు మంగళవారం) బాబ్లీ గేట్లు ఎత్తనుండటంతో అందరి చూపు ఎగువ మహారాష్ట్ర వైపే నెలకొంది. బాబ్లీ ప్రాజెక్టు నుంచి వరద ఆశించిన స్థాయిలో రావడం గగనమేనని నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్రలోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున వరద నీరు ఉరకలెత్తడం తక్కువేనని అంచనా వేస్తున్నారు. ఏటా జూలై 1న గేట్లు ఎత్తి నాలుగు నెలల పాటు దిగువకు బాబ్లీ ద్వారా వరదను వదులుతారు. అక్టోబర్ 28న బాబ్లీ గేట్లు మూసేస్తారు. ఈ నాలుగు నెలల కాలంలో మహారాష్ట్రలో కురిసే అతి భారీ వానలపైనే ఎస్సారెస్పీ భవితవ్యం ఆధారపడి ఉంది.


**కానరాని ముందుచూపు...**

వానాకాలం సీజన్ మొదలైనప్పటికీ పాలకుల్లో ముందు చూపు మాత్రం కనిపించడం లేదు. వానాకాలం సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం ఉంటుందని అంతటా హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే ఎలాంటి ప్రణాళికలు రచించాలన్న ఆలోచనపై చర్చించే నాథుడే దిక్కులేకుండా పోయింది. ఇన్‌ఛార్జీ మంత్రి సీతక్క ఇటువైపు రావడమే లేదు. నాలుగైదు నెలల క్రితం నిజామాబాద్ పర్యటనకు వచ్చి వెళ్లారు. ఆ తర్వాత కీలకమైన అంశాలపై సమీక్షలు నిర్వహించలేదు. వానాకాలంలో యూరియా ఇక్కట్లతో రైతులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు సాగు నీటి కటకట ఎదురవ్వనుండగా అప్రమత్తతపై యంత్రాంగానికి దిశానిర్ధేశం చేసే నాథుడు లేకుండా పోయారు. ఎస్సారెస్పీలో ప్రస్తుతం 1064 అడుగుల నీటి మట్టంతో 15టీఎంసీలు నీటి నిల్వ ఉంది. చిన్నపాటి వానల మూలంగా ఇన్‌ఫ్లో 3,183 క్యూసెక్కులు కొనసాగుతుంది. ఔట్‌ఫ్లో 817 టీఎంసీలుగా ఉంది. నెల రోజుల్లో 1.002టీఎంసీలు వరద వస్తే మిషన్ భగీరథ, కాకతీయ మెయిన్ కెనాల్ ద్వారా 2.184 టీఎంసీలు మేర ఔట్ ఫ్లో కొనసాగింది.

# ద్విచక్ర వాహనం చోరీ... పోలీసులకు ఫిర్యాదు

**బిమండల కేంద్రంలో సాయంత్రం వేళ ద్విచక్ర వాహనం దొంగతనం**

**ఇందల్వాయి జూన్ 29 ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు సమీపంలోనే నివాసం ఉంటున్న షేక్ గౌస్ కు చెందిన ద్విచక్ర వాహనాన్ని ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిముందు ఉంచిన బైకును అపారించుకొని పోయారు, దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు, సాయంత్రం వేళ వర్షం పడుతున్న సమయంలో ఇంటిముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగలు చోరీ చేయడంపై పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ద్విచక్ర వాహనం టీఎస్ 16 ఈఈ 8 0 8 3నెంబర్ గల గ్లామర్ వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఇందల్వాయి ఎస్సై సుమలతకు ఫిర్యాదు చేశారు, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు




# అక్రమ దందా..!

-మొదటిపేజీ తరువాయి

చీతాఫోర్స్ దాడి చేసిన ఘటనలో ఆర్ఐకి, సంబంధిత జీపీవోకు నోటీసులు ఇచ్చామన్నారు. గతంలో రేకులపల్లిలో ఒక నాయకుడు మొరం తరలిస్తున్న విషయం తెలిసి, అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరూ కూడా మొరం తవ్వకాలు చేపట్టవద్దని సూచించారు.

# రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి.. కోనాపూర్ ఏఈవో జ్ఞానేశ్వర్



బాన్సువాడ రూరల్, జూన్ 29 : కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు, గతంలో పాసు బుక్కు వచ్చి రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోనాపూర్ క్లస్టర్ ఏఈవో జ్ఞానేశ్వర్ రైతులకు సూచించారు. కోనాపూర్ రైతు వేధికలో రైతు భరోసా దరఖాస్తులను ఆయన సోమవారం రైతుల నుంచి స్వీకరించారు. రైతు భరోసా పథకానికి జులై 5లోపు ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, బ్యాంకు ఖాతా జీరాక్స్ లను రైతువేదికలో అందించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ బోధన్ గారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్స్ మరియు ఐరన్ బాక్స్ పేద ప్రజలకు పంపిణీ చేసిన ఆర్డిఓ ఎం విజయ కుమారి...






**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 29..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ ఆర్డీవో కార్యాలయంలో రోటరీ క్లబ్ వారు తమ క్లబ్ తరఫునుంచి కుట్టుమిషన్లు 6. లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది ఐరన్ బాక్సులు 4. పేద ప్రజలకు ఆర్డిఓ చేతుల మీదుగా మరియు కుట్టు మిషన్లు 6. మున్సిపల్ చైర్మన్ పద్మావతి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఇటువంటి కార్యక్రమం ప్రతినెలాకు ఒకసారి జరుపబడుతుందని తెలిపారు. దీనికి రోటరీ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్. ఓంకార్. శ్రీనివాస్ అల్లే.రమేష్ తూము రవీందర్ రెడ్డి రోటరీ క్లబ్ తరఫున లబ్ధిదారులకు కుట్టు మిషన్లు మరియు ఐరన్ బాక్సులు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో ఎం విజయ కుమారి. మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి మరియ తదితరులు పాల్గొన్నారు

# ఆర్డీఓ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం



**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 29.** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధనా ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఆడియో విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజావాణి కి నాలుగు దరఖాస్తులు వచ్చాయి వాటిని పరిశీలించి అనంతరం ప్రజలకు వచ్చిన అర్జీలను పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది

# బోధన్ ఆర్డిఓ ఎం విజయ కుమారి. ఎన్యుమరేషన్ పిఎస్ నెంబర్ 72.73. బసవతారక్ నగర్.లో సర్ ప్రక్రియ విజిట్ చేయడం జరిగింది.



**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 29..** నిజామా బాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన ఆర్డిఓ విజయ్ కుమారి సర్ ఏన్వ్రరేషన్ లో భాగంగా బోధన్ పట్టణంలో బస్సు తారక్ నగర్ పాండు తరఫలో ఎనుమరేషన్ లో బిఎల్ఓ మరియు బిఎల్ఏలతో మాట్లాడి సర్ ప్రక్రియ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇచ్చిన గడువు లోపల పూర్తిచేసేలా పూర్తి చేసేలా సిబ్బంది పని చేయాలని తగు సూచనలను జారీ చేయడం జరిగింది. ఆర్డిఓ ఎం విజయకుమార్ వెంట తాసిల్దార్ విట్టల్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు


# ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్



**ఇందల్వాయి జూన్ 29 ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి మండల పరిధిలోని ఏకలవ్య ప్రభుత్వ పాఠశాలను ఇందల్వాయి తాసిల్దార్ బాలయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, అనంతరం విద్యార్థులతో మాట్లాడి అక్కడ జరుగుతున్న సమస్యలను తెలుసుకున్నారు, గత వారం రోజులుగా నీటి సరఫరా లేదని పత్రికల్లో వచ్చిన వార్త కథనాలను అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందని తహసిల్దార్ బాలయ్య వివరించారు, తక్షణమే విద్యార్థులకు నీటి కొరతను తీర్చడానికి సంబంధిత కాంట్రాక్టర్, ప్రిన్సిపాల్ తో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు, రేపటిలోగా నూతన బోరు వేయడం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టర్ హామీ ఇచ్చారని సర్పంచ్ సంగీత దిలీప్ కుమార్ తెలిపారు, అలాగే పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని తాసిల్దార్ బాలయ్య తో పాటు సర్పంచ్ సంగీత దిలీప్ కుమార్ పరిశీలించారు, అనంతరం అక్కడే మధ్యన భోజనాన్ని పూర్తి చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత దిలీప్ కుమార్ తో పాటు, ఉప సర్పంచ్ ధూమ నాయక్, తాసిల్దార్ బాలయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, పాల్గొన్నారు

# కళ్లు మూసుకున్న విద్యాశాఖ!

ప్రైవేటు విద్యా సంస్థలకు వెన్నుదన్ను
దోపిడీకి పాల్పడుతున్నప్పటికీ చర్యలు శూన్యం
పుస్తకాల పేరుతో రూ.వేలల్లో అక్రమంగా వసూళ్లు
భారీ ఫీజులతో తల పట్టుకుంటోన్న ప్రజలు
రెట్టింపు ధరలతో దోచుకుంటోన్న స్కూల్ మేనేజ్‌మెంట్స్
కొందరు బహిరంగంగా, మరికొందరు గుట్టుగా అమ్మకాలు




**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలో విద్యాశాఖ అధికారులకు కళ్లు లేని కబోదిలా మారిపోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యా సంస్థలు పని చేస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. కనీసం ఆకస్మిక తనిఖీలు చేపట్టడం లేదు. కార్పొరేట్ సంస్థలకు దాసోహం అన్న తీరుగా కొంత మంది మండల, జిల్లా స్థాయి అధికారులు వ్యవహరిస్తుండడం విడ్డూరంగా మారింది. రాతపూర్వకంగా ప్రైవేటు విద్యాసంస్థలపై ఫిర్యాదులు అందుతున్నప్పటికీ కాలు బయట పెట్టి విచారణ చేయడం లేదు. అనధికారిక వ్యక్తుల చెప్పు చేతుల్లో పని చేస్తూ ప్రజలకు అన్యాయం చేస్తున్నట్లుగా తేటతెల్లం అవుతోంది. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ జనాలను మోసం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు నుంచే ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నప్పటికీ ముకుతాడు వేయలేదు. ఫీజుల పేరుతో దోపిడీ విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నారు. వసతులు సరిగా లేకపోయినప్పటికీ ఇష్టారీతిన ఫీజులు నిర్ణయించారు. స్పెషల్ క్లాస్‌లు, ఆన్‌లైన్ తరగతుల పేరిట మొదట్లోనే ఫీజులు దండుకుంటున్నారు. పుస్తకాలు, దుస్తులు పేరుతో ఫక్తు బిజినెస్ చేస్తున్నాయి. విద్యార్థి సంఘాలు ఈ వ్యవహారాలపై ఫిర్యాదులు ఇచ్చాయి. అవన్నీ బుట్టదాఖలు చేస్తూ యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోన్న విద్యాసంస్థలకే వత్తాసు పలుకుతుండటం చర్చనీయాంశం అవుతోంది. బహిరంగంగానే ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే విద్యాశాఖ స్పందించకపోవడంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని దోపిడీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**చితికి పోతున్న తల్లిదండ్రులు...**

పేద ప్రజలకు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, ఆకాశాన్ని తాకిన నిత్యావసరాలతో బతకడమే కష్టంగా మారింది. చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించడమే తలకు మించిన భారంగా మారింది. ప్రభుత్వ స్కూళ్లలో తమ పిల్లలను చదివించాలనే ఆశ ఉన్నప్పటికీ ప్రజాపాలనలో పరిస్థితులు తారుమారు అయ్యాయి. బడుల్లో వసతుల లేమి, ఉపాధ్యాయుల కొరత, సమయానికి రాని టీచర్లు, విద్యాశాఖ నిర్లిప్తతతో అటువైపు సామాన్యులు వెళ్లాలంటే మొఖం చాటేస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యాలు వల పన్ని సామాన్యులను తమ బుట్టలో పడేస్తున్నారు. సర్కార్ బడులపై నమ్మకం లేక ప్రైవేటు వైపు చూస్తున్నారు. తమ పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించాలనే ఆశతో ప్రైవేటు స్కూళ్లలో జాయిన్ చేస్తే అడుగడుగునా పేద, మధ్య తరగతి కుటుంబాలకు గట్టి దెబ్బనే తగులుతోంది.
రూ.లక్షకు చేరువైన ఫీజులకు తోడుగా రవాణా పేరుతో బస్సు ఛార్జీ, పుస్తకాల పేరుతో రూ.వేలల్లో వసూళ్లు మరింత కుంగ దీస్తోంది. అప్పో సొప్పో చేసి పిల్లలను చదివిద్దామనుకున్న వారికి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఊహించని షాక్‌లు ఎదురవుతున్నాయి. అక్రమ వ్యాపారంతో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు ఇష్టారాజ్యాంగా ప్రవర్తిస్తుంటే విద్యాశాఖ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. మామూళ్ల మత్తులో మునిగి తేలుతుండటమే ఇందుకు కారణమని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే అనేక సంఘాలు ఆందోళనలు చేశాయి. విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. అయినప్పటికీ ప్రభుత్వ పెద్దల్లో స్పందన లేదు. ఈ విషయంపై డీఈవో అశోక్‌ను వివరణ కోసం సంప్రదించగా... ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

**దొంగ చాటు వ్యాపారం...**

నిజామాబాద్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కార్పొరేట్ విద్యా సంస్థలు అరంగేట్రం చేశాయి. పోటాపోటీగా వివిధ స్కూల్ యాజమాన్యాలు అడ్మిషన్లు స్వీకరిస్తున్నాయి. ఫీజుల్లో రాయితీ పేరు చెప్పి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అతంతం మాత్రంగానే ఉన్న వారిని సైతం వదలడం లేదు. ఫోన్లు చేసి ఒత్తిడికి గురి చేసి అడ్మిషన్లు స్వీకరించేలా వేధిస్తున్నారు. సర్కార్ బడికి వెళ్లాలనే ఆలోచనను ప్రైవేటు వ్యక్తులు మర్చేస్తున్నారు. తీరా స్కూల్‌లో చేరిన తర్వాత రశీదు లేకుండా ఇచ్చే ఫీజులు, రశీదు ఇచ్చే ఫీజులు కట్టలేక ఆరంభంలోనే ఆగమాగం కావాల్సి వస్తోంది. భిన్నమైన ఫీజులు తెరపైకి తీసుకు వచ్చి వసూళ్లు చేస్తున్నారు. కొందరైతే అడ్మిషన్ ఫీజు పేరుతో రూ.వేలల్లో డబ్బులు గుంజుతున్నారు. డొనేషన్లను ఇబ్బడిముబ్బడిగా నగదు రూపంలో స్వీకరిస్తున్నారు. జూన్ 12న కొన్ని స్కూళ్లు, జూన్ 17న మరికొన్ని స్కూళ్లు మొదలయ్యాయో లేవో దుస్తులు, పుస్తకాల పేరుతో మరోరకమైన దోపిడీ షురూ అయ్యింది. విద్యార్థి సంఘాల దాడులు, నిరసన కార్యక్రమాలకు భయపడి కొంత మంది గుట్టు చప్పుడు కాకుండా బుక్స్ అమ్ముతున్నారు. 1వ తరగతికి సుమారుగా గరిష్టంగా రూ.5వేలు వరకు వసూలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. కార్పొరేట్ స్కూళ్ల నిర్వాహకులు దొంగ చాటున అడ్రస్‌లు పెట్టి సదరు ప్రాంతంలోనే పుస్తకాలు కొనాలని తల్లిదండ్రులను ఉసిగొల్పుతున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న స్కూల్ యాజమాన్యాలైతే యథేచ్ఛగా స్కూళ్లనే బుక్ స్టాళ్లుగా మార్చేశారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల బుక్కులకు సుమారుగా రూ.15వేలు దాటుతుంది.

